


Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com




ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 655 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర మంగళవారం 03 ఫిబ్రవరి 2026 పేజీలు : 4 వెల : అమూల్యం

### స్కిల్ ఇండియా అంతర్జాతీయ కేంద్రాల' ద్వారా

## యువతకు అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు

- దేశవ్యాప్తంగా మరిన్ని కేంద్రాల విస్తరణకు కార్యచరణ

- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖిత పూర్వక సమాధానం



కాకినాడ, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 02 : దేశవ్యాప్తంగా యువతకు శిక్షణ ఇప్పించి, అంతర్జాతీయంగా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 'స్కిల్ ఇండియా అంతర్జాతీయ కేంద్రాలు'(రా××జ) ఏర్పాటు చేస్తుందని, భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఈ కేంద్రాలను విస్తరించే ప్రతిపాదన ఉందని కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖామాత్యులు జయంత్ చౌదరి వెల్లడించారు. ఈ మేరకు 'స్కిల్ ఇండియా అంతర్జాతీయ కేంద్రాల' పై సోమవారం కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. దేశ మొత్తంగా పైలట్ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వం జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఏడు 'స్కిల్ ఇండియా అంతర్జాతీయ కేంద్రాలు' ఏర్పాటు చేసిందని, ఈ కేంద్రాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణతో పాటు, భాషా శిక్షణ అందిస్తున్నామని, ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 433 మంది వివిధ దేశాల్లో ఉద్యోగ అవకాశాలు పొందినట్లు మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లో విశాఖపట్నంలో రా××జ ఏర్పాటుకు ప్రతిపాదన ఉందని, భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో స్కిల్ ఇండియా అంతర్జాతీయ కేంద్రాలు ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందని కేంద్రమంత్రి జయంతి చౌదరి వెల్లడించినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.



### రసాయనాలతో తిరుమల లడ్డూ ప్రసాదం తయారు చేసి

# వైసీపీ మహాపరాధం చేసింది

- సిట్ నివేదికలో అంశాలను కప్పిపుచ్చి వైసీపీ విష ప్రచారం?
- జంతు కొవ్వు లేదు అని ఆ నివేదికలో ఎక్కడా పేర్కొనలేదు
- లడ్డూలో వినియోగించిన నెయ్యి అసలు నెయ్యే కాదు
-రూ.400కి కిలో నువ్వుల నూనె దొరకదు
అలాంటిది ఆవు నెయ్యి ఎలా ఇచ్చారు?
- ఈ వాస్తవాన్ని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది
-వైసీపీ నేతల విద్వేషపూరిత వ్యాఖ్యలే దాడులకు కారణం
- జనసేన పార్టీ కమిటీల్లో మహిళలకు ప్రాధాన్యం -
మార్చి 14 ఆవిర్భావ దినోత్సవం... జెన్ జి డే
- జనసేన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్


2

మంగళగిరి, సింహగర్జన సంపాదకుడు డా సునీల్ కుమార్ యాండ్ర, ఫిబ్రవరి 02 : వైసీపీ పాలనలో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో ఉపయోగించిన నెయ్యి అసలు నెయ్యే కాదని సిట్ తేల్చింది. రసాయనాలు, పామాయిల్ ఉపయోగించి తయారు చేసిన నూనెతో లడ్డూలు తయారు చేసి శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బ తీశారు అని జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని జంతువుల కొవ్వు కలిసిందా? లేదా? అనే విషయాన్ని సిట్ బహిర్గతం చేయలేదనీ, లడ్డూ విషయంలో వైసీపీ నేతలు చేస్తున్న గోబెల్స్ ప్రచారం ఆగాలంటే వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలన్నారు









# రసాయనాలతో తిరుమల లడ్డూ ప్రసాదం తయారు చేసి వైసీపీ మహాపరాధం చేసింది

. సోమవారం సాయంత్రం మంగళగిరిలో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ కార్యవర్గ సభ్యులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, వీర మహిళ ప్రాంతీయ సమన్వయకర్తలు, అధికార ప్రతినిధులు, విభాగాల ఛైర్మన్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కాసులకు కక్కుర్తిపడి వైసీపీ నాయకులు తిరుమలలో అపచారం చేశారు. నిబంధనలు అడ్డగోలుగా మార్చేసి టన్నుల కొద్దీ కల్తీ నెయ్యి కొనుగోలు చేసి ప్రసాదాల్లో కలిపేశారు. రూ.400కి కిలో నాణ్యమైన నువ్వుల నూనె దొరకదు. అలాంటిది నెయ్యి ఎక్కడ నుంచి దొరుకుతుంది. అధికారంలో ఉన్నప్పుడు చేయాల్సిందంతా చేసి ఇప్పుడు బొంకు మాటలు మాట్లాడుతున్నారు. తమకేమీ తెలియదన్నట్లు అబద్ధాలు, బుకాయింపులతో తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీ చేసిన అపరాచాలను ప్రజల్లోకి మనం బలంగా తీసుకెళ్లాలి.

**అదుపు తప్పిన మాటలే దాడులు చేసేలా చేస్తున్నాయి**

వైసీపీ నాయకులంటే నాకు వ్యక్తిగత ద్వేషం, వైరం లేదు. వాళ్ల భాష, క్రిమినాలిటీతోనే సమస్య. ఇళ్లల్లోకి వస్తాం... దాడులు చేస్తాం... నరికేస్తాం అంటూ నోటికొచ్చినట్లు మాట్లాడతారు. వాళ్ల భాష సరిగా లేని కారణంగానే ఈ రోజు దాడులు జరుగుతున్నాయి. దాడులను, హింసను ఏ రాజకీయ పార్టీ సమర్థించదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని పదేపదే చెబుతున్నారు. అలా జరిగితే సమాజానికి, ప్రజాస్వామ్యానికి మంచిది కాదనీ హెచ్చరించారు. మనం ప్రజలకు చెప్పే మంచి వెళ్లే లోపు వైసీపీ నాయకులు జనాల్లో భయం క్రియేట్ చేస్తున్నారు. మళ్లీ మేము వస్తే అంటూ రకరకాలుగా బెదిరింపు కామెంట్లు చేస్తున్నారు. గతంలో ఇలాంటి కామెంట్లు చేసే ఆ పార్టీ 151 నుంచి 11కి పడిపోయింది. అయినా వాళ్ల ప్రవర్తనలో మార్పు రాలేదు. స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. మరో 15 ఏళ్లు కూటమి అధికారానికి ఢోకా లేదు. ప్రజలు చాలా తెలివైనోళ్లు. వాళ్లు ఎంతో ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు.

**జనసేన ఒక కులానికి, కుటుంబానికి చెందిన పార్టీ కాదు**

జనసేన పార్టీ ఒక కులానికో, కుటుంబానికో చెందిన పార్టీ కాదు. ఒక కులం మీద ఆధారపడి పుట్టిన పార్టీలు ఎక్కువ కాలం నిలబడవు. అందుకు ఉత్తరప్రదేశ్ ఒక ఉదాహరణ. అక్కడ కులం మీద పుట్టిన పార్టీలు కనుమరుగయ్యే స్థితికి వచ్చాయి. కులాలకు అతీతంగా పార్టీ బలోపేతంపై అంతా దృష్టి సారించాలి. ఎన్నికల సమయంలో ఎలా అయితే ప్రజల్ని కలిసి అందుబాటులో ఉన్నామో ఇప్పుడూ అలానే ఉండాలి. వీర మహిళలు, జనసైనికుల త్యాగాలతో జనసేన నిలదొక్కుకుంది. వారి త్యాగాలను విస్మరించకూడదు. పార్టీ నాయకత్వంలో వారికి ప్రాధాన్యమివ్వాలి. నియోజవర్గాల్లో పార్టీ పదవులకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించి బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించాము. పైలెట్ ప్రాజెక్ట్ గా పిఠాపురం నియోజకవర్గంలో ఆ ఎన్నికల ప్రక్రియ పూర్తయింది. అన్ని నియోజకవర్గాల్లో ఇదే విధానం అమలవుతుంది. మనకున్న 26 జిల్లాలను జోన్లుగా విభజించుకొని మెంబర్షిప్ డ్రైవ్ చేపట్టాలి. ఈ మెంబర్షిప్ డ్రైవ్ లో ప్రతీ నాయకుడు పాల్గొనేలా ప్రణాళికలు రూపొందించాలి. పార్టీ ఆవిర్భావ దినం మార్చి 14న జెన్ జి డే ఏర్పాట్లపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి.

**సోషల్ మీడియా గెలుపు ఓటముల్ని ప్రభావితం చేసే ఆయుధం కాదు**

సోషల్ మీడియా నిజంగా గెలుపు ఓటములను నిర్ణయించే ఆయుధం అయితే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి గెలిచేవాడు కాదు. ఆయన మీద వచ్చిన ట్రోలింగ్స్ ప్రపంచంలో ఎవరి మీదా రాలేదు. సోషల్ మీడియా గెలుపు ఓటములను నిర్ణయించదు. అది గెలుపుకి ఒక కారణం మాత్రమే అవుతుంది.



మన పార్టీపై వచ్చిన నెగిటివ్ న్యూస్ మనమే వైరల్ చేయడం వల్ల దానికి బలం చేకూరుతుంది. మనం ఆ పద్ధతి మార్చుకోవాలి.

**32 మందితో క్రమశిక్షణ కమిటీ**

సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా 32 మంది సభ్యులతో ఒక క్రమశిక్షణ కమిటీని నియమిస్తున్నాం. ప్రారంభంలో ఈ కమిటీకి నేనే అధ్యక్షత వహిస్తాను. కమిటీలో ఉండే ప్రతి ఒక్కరు జవాబుదారీతనంతో వ్యవహరించేలా చర్యలు తీసుకుంటాం. ఈ కమిటీలో మూడో వంతు మారుస్తూ ఉంటాం. పార్టీ కమిటీల్లో మహిళకు ప్రాధాన్యమివ్వాలి. పార్లమెంటులో మహిళలకు 33 శాతం అవకాశం కల్పిస్తూ చట్టం చేశారు. మన పార్టీలోనూ మహిళా నాయకత్వం పెరగాలి. పదవుల్లో వారికి కొంత భాగం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**రెండు తీర్మానాలకు ఆమోదం**

వైసీపీ హయాంలో రసాయనాలతో సింథటిక్ నెయ్యి తయారు చేసి, దాన్నే తిరుమల లడ్డూ ప్రసాదానికి సరఫరా చేసిన మహాపచారం చేసిన విషయంపై శాసన సభలో చర్చించాలని, సిట్ నివేదికలోని వాస్తవాలను తెలియచెప్పే కార్యక్రమాన్ని జనసేన పక్షాన చేపట్టాలని తీర్మానం ప్రవేశపెట్టారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్ రూపుదిద్దుకొందనీ, మన దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమయ్యే విధంగా ఈ బడ్జెట్ ఉందని, భారత భవిష్యత్ శక్తిని ఆవిష్కరించే విధంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ కి, దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా పయనింపచేస్తూ, శక్తిమంతంగా తీర్చిదిద్దుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి అభినందనలు తెలియచేస్తూ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ రెండు తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

## రైతులకు రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలు

### -పంపిణీ చేసేందుకు వస్తున్న

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 2

చేసేందుకు ఈనెల 7న ఎమ్మిగనూరు మండలం కలుగట్ల గ్రామానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచ్చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీఎం పర్యటన ఏర్పాట్లు, జనసమీకరణపై కర్నులు జిల్లా టీడీపీ ప్రెసిడెంట్ గుడిసె ఆది కృష్ణమ్మ తో కలిసి ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ పట్టణ మరియు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మిరప పంటలో సమగ్ర పురుగుల నిర్వహణ ఐపిఎం పద్ధతులపై శిక్షణ కార్యక్రమం

కోడుమూరు

సి బెలగలు మండలంలో ముడుమాల మరియు బ్రాహ్మణ దొడ్డి గ్రామాలలో లో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో, రైతులకు మిరప పంటలో సమగ్ర పురుగుల నిర్వహణ ఐపిఎం పద్ధతులపై శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రమునకు చెందిన శాస్త్రవేత్త శ్రీమతి సుజాత గారు మరియు ఉద్యాన అధికారి మదన్మోహన్ పాల్గొని, ఎండుమిరప పంటను దెబ్బతీసే ముఖ్య పురుగులు, వ్యాధులు, వాటి నివారణకు అనుసరించాల్సిన శాస్త్రీయ పద్ధతులు, జీవ నియంత్రణ విధానాలు, రైతులకు అనువైన తాజా సాంకేతికతలను వివరించారు.రైతులకు మిరప పంటలో పురుగు మానిటరింగ్ పద్ధతులుట్రాపుల వినియోగంజీవ ఎరువులు, జీవాణు మందుల వాడకం పురుగుమందుల సరైన వినియోగంసమగ్ర నిర్వహణలో అనుసరించాల్సిన జాగ్రత్తలువంటి అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, రైతు సేవ కేంద్ర సిబ్బంది హనీఫ్, అఫ్రీన్ పాల్గొన్నారు

## కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిని కలిసిన ఏపీజేఎఫ్ కమిటీ సభ్యులు.

కోడుమూరు

కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిని కర్నూలు జిల్లా పశువుల గ్రామంలోని తన స్వగ్రామంలో సి.బెళగల్ మండల ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం కమిటీ సభ్యులు ఎం ఎల్ ఏ ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువా గజమాలతో ఏపీ జె ఎఫ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తానని వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏపీజేఎఫ్ గౌర అధ్యక్షులు పి నాగరత్నం అధ్యక్షులు ఎన్ వెంకప్ప ఉపాధ్యక్షులు ఎం యువరాజ్ ఏ అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి బండారు బడి సాబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ యాదవ్ సెక్రెటరీ ఎస్ మాణిక్యం కోశాధికారి నరసింహులు సహాయ కార్యదర్శులు ఎం మహేష్ పి దస్తగిరి కార్యవర్గ సభ్యులు యు మద్దిలేటి ఎస్ జాను రాజశేఖర్ పాల్గొన్నారు



# తిరుమల లడ్డూపై తప్పుడు ప్రచారాలు.. అసత్యాలతో ఫ్లెక్సీలు దారుణం

### -కోడుమూరు పోలీసులకు డాక్టర్ ఆదిమూలపు సతీష్ గారు ఫిర్యాదు

కోడుమూరు

పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంపై తప్పుడు ప్రచారాలు, ఎన్డీడీబీ రిపోర్టుపై అసత్య ఆరోపణలు చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం దుర్మార్గమని కోడుమూరు నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఇన్చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ గారు మండిపడ్డారు. తిరుమల లడ్డూపై ఆధారరహిత ఆరోపణలు అన్నీ అసత్యమని సీబీఐ రిపోర్టు స్పష్టం చేసినప్పటికీ, కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తూ అసత్యాలతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సోమవారం కోడుమూరు సబ్ ఇన్స్పెక్టర్కు ఆదిమూలు సతీష్ గారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిమూలపు సతీష్ గారు మాట్లాడుతూ, కావాలనే రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్న వారిని గుర్తించి, విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరామని తెలిపారు. రాష్ట్రంలో ఆటవిక పాలన రాజ్యమేలుతోంది. ఎక్కడ చూసినా దోపిడీలు, దౌర్జన్యాలు, హత్యాయత్నాలు జరుగుతున్నాయి" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తిరుమల లడ్డూపై



నిరాధారమైన ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూ వ్యవహారంలో గత ప్రభుత్వంలో పనిచేసిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి, వై.వి. సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలపై నిందలు మోపే ప్రయత్నం చేశారని, అయితే సీబీఐ, సిట్ విచారణలు, అలాగే ఎన్డీడీబీ, ఎన్డీఆర్ఐ, రిపోర్టులు జంతువుల కొవ్వు కలవలేదని స్పష్టంగా నిర్ధారించాయని గుర్తు చేశారు. నిజాలు బయటపడిన తరువాత కూడా అదే అసత్యాలను ఫ్లెక్సీలు, బ్యానర్ల రూపంలో ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. భూమన కరుణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలను నిందితులుగా చూపిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం పూర్తిగా తప్పు అని అన్నారు. ఫ్లెక్సీలు తొలగించాలని కోరితే, మాజీ మంత్రుల ఇళ్లపై దాడులు చేయడమేనా? తప్పులను ప్రశ్నిస్తే చంపేస్తారా? అని తీవ్రంగా నిలదీశారు. ఆరు గంటలపాటు అంబటి రాంబాబు ఇంటిపై దాడులు జరుగుతుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారని, అలాగే జోగి రమేష్ ఇంటిపై పెట్రోల్ బాంబులు వేయడం రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ చూడని దుశ్చర్య అని విమర్శించారు. పచ్చగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను కూటమి పాలనలో రావణకాష్టంలా రగిలిపోతున్న మరో బీహార్‌గా మార్చేస్తున్నారు అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రమేష్ నాయుడు, జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, కోడుమూరు నియోజకవర్గం సాంస్కృతిక విభాగం అధ్యక్షులు, మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ లింగన్న,వార్డు సభ్యులు విష్ణు దాస్, హనుమంతు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీనెయ్యి అంశంపై పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ. ఎస్సై లకు ఫిర్యాదు

**అందజేసిన ఇన్చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి వై సిపి.నాయకులు**

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 2

ఏపీ లోని పట్టణ కేంద్రాలలో నెయ్యి కల్తీ అంశంపై సిట్ చార్జిషీట్‌కు పూర్తిగా విరుద్ధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి వైవి సుబ్బారెడ్డి భూమన కరుణాకర్ రెడ్డి లతో తప్పుడు అపవాదులు కలిగిన పోస్టర్లను ఏర్పాటు చేసి, ప్రజల్లో శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగావాటినిసామాజికమాధ్యమాలలో విస్తృతంగా ప్రచారం చేస్తున్న తెలుగుదేశంపార్టీనాయకులు, కార్యకర్తలపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ,ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ కి, పట్టణ ఎస్సై కి ఫిర్యాదు చేయడం జరిగిందిఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ, సిట్.చార్జిషీట్ స్పష్టంగా ఉన్నప్పటికీ దానిని పట్టించుకోకుండా ప్రతిపక్షాలు కావాలనే ప్రజలను తప్పుదోవ పట్టించేలాదుష్ప్రచారంచేయడం ప్రజాస్వామ్యానికి హానికరమని, ఇటువంటి చర్యలను పోలీసులు కఠినంగా అడ్డుకోవాలని కోరారు.అనంతరం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వీరంతా రాజ్యాంగబద్ధమైన మరియు కార్యనిర్వాహక పదవుల్లో ఉండి అధికార హోదాలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రజల ముందు మీడియా ముందు పదేపదే తప్పుడు ఆరోపణలు చేశారు.అని,తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు ప్రసాదంలో జంతు కొవ్వు, ఆవుకోవు, చేప నూనె, కల్తీ జరిగిందని తీవ్రమైన సంచలనాత్మకమైన మరియు నిర్ధారణ లేని ఆరోపణలు చేస్తున్నారు అని, అధికార పదవుల్లో ఉన్న వ్యక్తులు చేసిన ఈ తరహా ప్రకటనలు సామాన్య ప్రజలలో వెంకటేశ్వర స్వామి భక్తులలో మరియు కోట్లాదిమంది హిందువుల మనోభావాలుదెబ్బతిన్నాయిఆయనతెలియజేసారుఈకార్యక్రమంలోపట్టణ మున్సిపల్ చైర్మన్.డాక్టర్ కె. రఘు పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ బుట్టా రంగయ్య రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డిజిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్ జడ్పీటిసి నిఖిల్ చక్రవర్తిజిల్లా జనరల్ సెక్రటరీ కోటేకల్ లక్ష్మన్నమాజీ కో-ఆపరేటివ్ స్టోర్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటాపురం బజారి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ రంగన్నకడిమెట్ల శ్రీనివాస్ రెడ్డిజిల్లా విద్యార్థి విభాగ కార్యదర్శి ప్రకాష్ రెడ్డిమండల డాక్టర్స్ విభాగ అధ్యక్షులు కరీం బాషాపట్టణ కౌన్సిలర్లు డిష్ కేశవ రెడ్డి,బంగి శ్రీరామ్, రుద్రాక్షలా బజారి,సోమేశ్,వడ్డే వీరేష్, దారాల శీను, మరియు గిడ్డయ్య,రాజు,వీరేంద్రపట్టణ కౌన్సిలర్లు, ఇంచార్జ్‌లు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

**- డాక్టర్ షేక్ మహబూబ్ వలి**



మార్కాపురం, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 02 : సోమవారం మార్కాపురం జిల్లా మార్కాపురం మండలంలోని పెద్ద నాగులవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు మరియు మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త షేక్ సైదా ఆదేశాల మేరకు సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మరియు డాక్టర్ మన్మోహన్ సింగ్ భారతదేశ ప్రధానమంత్రిగా ఫిబ్రవరి 2 , 2006వ సంవత్సరం అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామంలో ప్రారంభించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఈరోజుకి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్ద నాగులవరం గ్రామ ప్రజలతో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి పేర్కొన్నారు. ఆనాడు భారత దేశ పేదల వలసలను ఆపడానికి భారత ప్రభుత్వం ఈ పథకాన్ని తెస్తే... అధికారంలో ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వం ఈ పథకాన్ని పేరు మార్చి కొత్త పేరు వి.వి.జి.రాంజీ అనే పేరుతో కొనసాగించాలని చూస్తుంది. ఈరోజు ఇదే బండ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల రెడ్డి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఈ కార్యక్రమాలు చేపట్టబోతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఈ పథకానికి 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు 10% నిధులు భరాయిస్తే, ఈరోజు ఎన్డీఏ ప్రభుత్వం 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం బరాయిస్తుందని మరియు 40% నిధులు రాష్ట్రాలు భరాయిస్తాయని కొత్త చట్టాన్ని తెచ్చిందన్నారు. ఆనాడు 100 రోజుల పని దినాలు కల్పిస్తే ఈరోజు 125 రోజులు పని దినాలు కల్పిస్తామని చెప్పడం తప్పక పేద ప్రజల ఉపాధి అవకాశాలను కోల్పోయే విధంగా చట్టాలు తెస్తుందన్నారు. మహాత్మా గాంధీ పేరు మీద ఈ ఉపాధి హామీ పథకం ఉండడంవల్ల బిజెపికి నష్టం ఏమిటి? మహాత్మా గాంధీ త్యాగాలను ఎన్డీఏ పార్టీలు ఎందుకు మరిచిపోతున్నారు.

మహాత్మా గాంధీ అంటే ఏదో కులానికి, ఏదో మతానికి, ఏదో ప్రాంతానికి మరియు ఏదో రాష్ట్రానికి చెందిన వ్యక్తి కాదని ఆయన యావత్ భారతదేశానికి జాతిపిత అన్నారు. మహాత్మా గాంధీ పేరు ఎందుకు మార్చారు...? ఆ పేరు మార్చవలసిన అవసరం ఏముంది...? ఎందుకోసం మార్చారు...? ఎవరికోసం మార్చారు...? మహాత్మా గాంధీ పేరు మార్చడం వల్ల ఉపయోగమేముంది అని ప్రశ్నించారు. పేరు మార్చినంత మాత్రాన ఉపాధి అవకాశాలు ఏర్పడతాయా? ఇకనుంచి ఉపాధి హామీ పథకం పంచాయితీలు తీర్మానం చేయలేవు మరియు నిర్ణయం తీసుకునేది కేంద్ర ప్రభుత్వం మేనా.

ఇకనుంచి మీరు ఏ పనులు చేయాలన్నాది కేంద్ర ప్రభుత్వం చేస్తుంది. రానున్న రోజుల్లో ప్రభుత్వం కాంట్రాక్టర్లకు కట్టబెడితే పని గంటల సమయం ఎలా ఉంటుంది మీరు ఆలోచించాలి అని డాక్టర్ షేక్ మహబూబ్ వలి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్లా, షేక్ ఖాసిం తదితర నాయకులు పాల్గొన్నారు.



## సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ.1,00,000/- విరాళం

అన్నవరం, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 02 : ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన ఎన్.శ్రీనివాసరావు దంపతులు రూ.1,00,000/- విరాళమును దేవస్థానం పిఆర్ఓ అనకాపల్లి ప్రసాద్ కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో మే 21వ తేదీన అన్నదానం జరిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా దాతలను పిఆర్ఓ ప్రసాద్ అభినందించారు. ఈ కార్యాక్రమంలో పప్పల రమణ పాల్గొన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ బి.వి.ఎల్.ఎన్.చక్రవర్తి



అన్నవరం, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 02 : జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ బి.వి.ఎల్.ఎన్.చక్రవర్తి దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం ఆలయ కార్యనిర్వాహనాధికారి వి.త్రినాథరావు, పిఆర్ఓ అనకాపల్లి ప్రసాద్ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేయగా ఈవో త్రినాథరావు శ్రీ స్వామివారి శేష వస్త్రమును, శ్రీ స్వామివారి ప్రసాదమును, శ్రీ స్వామివారి చిత్ర పటమును అందజేశారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యుడు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 02 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బౌరంపేట్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం మరియు మల్లన్న స్వామి కళ్యాణం జాతర సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు స్థానిక మాజీ శాసనసభ్యుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రేణుక ఎల్లమ్మ మరియు మల్లన్న స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి స్వామివారు తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ వారు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రేణుక ఎల్లమ్మ తల్లి మరియు మల్లన్న స్వామి ఆశీస్సులు, దీవెనలు నియోజకవర్గ ప్రజలందరి పై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పద్మా రెడ్డి, వెంకటేష్ యాదవ్, యాదవ రెడ్డి, నాగరాజ్ యాదవ్, మల్లేష్ ముదిరాజ్, బల్వంత్ రెడ్డి, జంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ పీసరి కృష్ణారెడ్డి, బొంగునూరి ప్రభాకర్ రెడ్డి మరియ కూన రఘు, ప్రభాకర్ రెడ్డి, జైరాం మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జీవనది క్యాలెండర్ ఆవిష్కరించిన డా ఉమర్ ఆలీషా

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 02 : జీవనది ఫౌండేషన్ అధ్యక్షురాలు ఇంటి లక్ష్మి ముద్రింపజేసిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా స్వామి వారు 60వ పుట్టిన రోజు సంధర్భంగా హైదరాబాద్ పీఠం సభ్యులు కొంపల్లిలోని కండ్లకొయ్య గ్రామంలోని హనుమాన్ ఆలయం ఆవరణలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఉమర్ ఆలీషా మాట్లాడుతూ జీవనది ఫౌండేషన్ ద్వారా సంస్థ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. నదీ జలలా పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి చక్కటి కార్యక్రమాలు చేస్తున్న జీవనది ఫౌండేషన్ అధ్యక్షురాలు ఇంటి లక్ష్మి, సంస్థ సభ్యులను స్వామి అభినందించారు. ఈ సంధర్భంగా ఫౌండేషన్ అధ్యక్షురాలు ఇంటి లక్ష్మి మాట్లాడుతూ ఉమర్ ఆలీషా స్వామి ఆశీస్సులతో తమ సంస్థ ఎన్నో కార్యక్రమాలు చేస్తుందన్నారు. అదే విధంగా దేవాలయాల పరిశుభ్రత, నదీ జలాల పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు తమ సంస్థ ద్వారా జరుగుతుందన్నారు. ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ మరియు జీవనది ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు కూడా నాటడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ జాతీయ మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ సునీల్ కుమార్ యాంధ్ర పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండించిన వైయస్సార్ పార్టీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ

నందిగామ, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 02 : మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటి పై దాడిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ మద్దుకూరి సాయిబాబు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలు బయటపడినప్పుడు నియంతలు ఎప్పుడూ హింసకే పాల్పడతారని, ఆంధ్రప్రదేశ్ ను జంగిల్ రాజ్ గా మార్చిన బాబు తిరుమల లడ్డులో జంతువుల కోవు లేదని ల్యాబులు తేల్చడంతో చంద్రబాబు అహం దెబ్బతిందన్నారు. చంద్రబాబును ప్రజలు చిదరించుకుంటున్నారు కనుక అది తట్టుకోలేక డైవర్షన్ కోసమే ఈ కుట్రలు, తప్పుడు ప్రచారాలతో ఫ్లెక్సీలు పెట్టి శాంతి భద్రతల సమస్య సృష్టించాలని చంద్రబాబు ప్లాన్ అని తెలిపారు. ప్రశ్నించే వారిని అంతం చేయాలనేది చంద్రబాబు పథకం, తనకు సాగిపడే పోలీసు అధికారులకు ముందే చెప్పిన చంద్రబాబు నాలుగు రోజుల్లో నలుగురు కీలక నాయకులపై దాడులు, సిబిఐ చార్జిషీట్ ద్వారా ల్యాబ్ రిపోర్టు బయటకు వచ్చిన తర్వాత భూమన ఇంటికి టీడీపీ గుండాలు, విడుదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడు పై వరుసగా దాడులు అయినా ఎక్కడా గట్టి చర్యలు తీసుకోని పోలీసులు వీటికి సంబంధించి ఒక కేసు పెట్టలేదన్నారు. అలాగే అరెస్ట్ కూడా చేయని వైనం. అదే క్రమంలో రెండు మూడు రోజులుగా అంబటి పై దృష్టి పెట్టిన టిడిపి గుండాలు వెనకుండి నడిపించిన చంద్రబాబు ఈ దాడులుకు కర్మ కర్త క్రియ చంద్రబాబే అన్నారు. టీడీపీ ఎమ్మెల్యే, భర్త దగ్గరుండి హత్యాయత్నానికి దిగారు. కేంద్ర మంత్రి పెమ్మసానికి పాపం హత్యాయత్నం చేసినవారిలో ఆయన అనుచరులు ముందస్తు ప్లాన్‌లో భాగంగానే టీడీపీ గుండాలకు ప్లాన్ వారికి దన్నుగా పోలీసు యంత్రాంగం పోలీసులు ప్రభుత్వానికి సాగిలాపడ్డారు. చట్టాన్ని తుంగలో తొక్కారు. రక్షణ కల్పించవలసిన కనీస బాధ్యతను విస్మరించారన్నారు




## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు మరింత కృషి చేయాలి

**- మురాల శెట్టి సునీల్ కుమార్, డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్**

పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 02: పట్టణ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు మరింత కృషి చేయాలని గోదావరి ఈ స్ట్రన్ డెల్టా చైర్మన్ మురాల శెట్టి సునీల్ కుమార్, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఫైవ్ మెన్ కమిటీ సభ్యుడు డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్ కోరారు. పిఠాపురం పట్టణ జనసేన పార్టీ అధ్యక్షురాలుగా నూతనంగా ఎన్నుకోబడిన డాక్టర్ వరలక్ష్మి ని ఇరువురు నాయకులు ఆమె కార్యాలయంలో కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వరలక్ష్మి రమణరావు దంపతులను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త ప్రజాసేవ పరమావధిగా నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చోడిశెట్టి సత్యనారాయణ (బూరయ్య కాపు) సి.హెచ్.శేషగిరి, సూరవరపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ జనార్ధన స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తజనం



ఆలమూరు, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 02 : నారద ప్రతిష్టిత నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయానికి కళ్యాణ మహోత్సవాల సందర్భంగా ఆఖరి రోజున భక్తజనం పోటెత్తారు. కళ్యాణ మహోత్సవాలు సందర్భంగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. తదితర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులందరికీ ఆలయ అర్చకులు స్వామివారి దర్శనానంతరం వారందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ వైశిష్టాన్ని, క్షేత్ర మహిమను వివరించారు.

## అంబటి రాంబాబు పై దాడి చేసిన వారిపై అరెస్టు చేయాలి

**- కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులను తొలగించాలి - ప్రతిపక్ష నాయకులకు రక్షణ లేదు**

**- పిఠాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ వంగా గీత**




పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 02 : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి రాష్ట్రంలో ప్రజలకు రక్షణ కరువైందని మాజీ పార్లమెంట్ సభ్యురాలు, పిఠాపురం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వంగా గీత ఆరోపించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చట్టానికి బదులు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతుందని మండిపడ్డారు. అసత్యాలను ప్రసారం చేస్తూ గోరంట్లలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీని తొలగించాలని కోరిన మాజీ మంత్రి అంబటి రాంబాబు పై పోలీసుల సమక్షంలో టిడిపి గుండాలు దాడికి ప్రయత్నించడం దారుణమని అన్నారు. ఆయన ఇంటిని ధ్వంసం చేసి నిప్పు పెట్టడం సంఘటను తీవ్రంగా ఆరోపించారు. బాధితుడైన అంబటి పై తిరిగి కేసులు నమోదు చేయడాన్ని ఖండించారు. అలాగే మాజీమంత్రి జోగి రమేష్ ఇంటికి టిడిపి గుండాలు నిప్పు పెట్టడాన్ని కూడా వంగా గీత ఖండించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబ్రాయిడరీ టైలరింగ్ కోర్సుల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడినది



గుంతకల

గుంతకల్:స్థానిక ఎస్.కే.పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటోనమస్) లో 02-02-2026 తేదీన 15 రోజుల వ్యవధి గల ఎంబ్రాయిడరీ మరియు టైలరింగ్ కోర్సు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా"ఏ.లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ, ఈ 15 రోజుల శిక్షణ కోర్సు ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, స్వయం ఉపాధి దిశగా ముందుకు వెళ్లేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఎం ఉషా కోఆర్డినేటర్ మరియు వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ఏ. రవి శంకర్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు ఈ తరహా నైపుణ్యాభివృద్ధి కోర్సులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కోర్సుకు కోర్సు కోఆర్డినేటర్ శ్రీమతి బి. వాణి శ్రీ గారు మాట్లాడుతూ, ఈ ఎంబ్రాయిడరీ మరియు టైలరింగ్ కోర్సు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుస్తుందని అన్నారు. విద్యార్థులు ఈ 15 రోజుల శిక్షణను నిబద్ధతతో పూర్తిచేసి, భవిష్యత్తులో స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు. చరిత్ర విభాగాధిపతి డా. కె. గోపీ నాయక్ కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కోర్సు ప్రాధాన్యతను వివరించారు. టైలరింగ్ మెంటర్ వహీదా మాట్లాడుతూ, 15 రోజుల పాటు విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణతో పాటు అవసరమైన నైపుణ్యాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీలు

### ఐసిడిఎస్ కార్యాలయ అధికారులకు సమ్మె నోటీసు అందించిన సిఐటియు ఏఐటియుసి కార్మిక సంఘం నాయకులు....

పత్తికొండ

పత్తికొండ:ఈనెల 12వ తారీఖున దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మె జరుగుతున్న సందర్భంగా పత్తికొండ పట్టణంలోని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నందు సోమవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ త్రివేణి కి సిఐటియు ఎఐటియుసి నాయకులు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి కారుమంచి, మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించే 12వ తారీకు సమ్మెలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.అంగన్వాడి టీచర్లను ఆయాలను నాలుగవ తరగతి ఉద్యోగులుగా దించాలని సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీలకు సంబంధించిన అనేక డిమాండ్లను పొందుపరిచామని నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రాజెక్ట్ అధ్యక్షురాలు చిట్టెమ్మ, గోపాల్, ఏఐటీయూసీ కాంతమ్మ,, తదితరులు పాల్గొన్నారు.







Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com